## అడల్ట్స్ ఓన్లీ కథ



# ఆ ఒక్కటీ అడక్కు!

అక్కడికీ దగ్గరగా పిలిచి రహస్యంగా చెవిలోనే అడిగాను. అయినా విదిలించి కొట్టేసింది.

''నేనడిగిందాంట్లో తప్పేముంది?''

''ఏమో నాకు తెలీదు. నాకు భయం.''

''ఏం కాదు. నే చెప్తాగా.''

''నువ్వన్నీ అలాంటివే చెప్తావు. నేను పోయి మా బామ్మ దగ్గర పడుకుంటాను.''

''ఇప్పుడు నిన్ను బయటకు పోనివ్వరు''

''అయితే ఈ మూల పడుకుంటాను.''

-ఇదంతా నిన్నా మొన్నా జరిగిన సంఘటనేం కాదు. చాలా పాతది. అప్పుడు నా వయసు పంథొమ్మిదేళ్లు. మా రమకి పదిహేను. అప్పటికి మా పెళ్లయి నాలుగేళ్లయ్యింది.

ఆ రోజే మాకు శోభనం. సరే. ఆరోజు దూరంగా పోయింది. 'చిన్నపిల్ల కదా! పెంకితనం చేస్తోంది. నాల్రోజులు పోతే దార్లోకి వస్తుందిలే!' అని సరిపెట్టుకుని మిగిలిన కాజాలు, మినపసున్నీ తినేసి పాలు తాగి పడుకున్నాను.

తెల్లవారుతూనే ఫ్రెండ్స్ చుట్టుముట్టేశారు. ''ఏం చేశావ్‌రా? ఎలా వుందిరా?'' అంటూ అడక్కూడనివన్నీ అడిగేస్తూ తెగ అల్లరి పెట్టేశారు. ఏం సమాధానం చెప్పాలో తెలీలేదు.

నోరుజారి చెప్పేశాను. ''ఏం చెయ్యలేదురా'' అని. వాళ్లంతా గట్టిగా తిట్టేశారు. ''మేమంతా నీమీద ఎంతో ఆశ పెట్టుకుని వుంటే నువ్విలా చెయ్యడం ఏం బావులేదు. ఇవాళ ఏదో ఒకటి చేసి, ఏం చేసావో మాతో వివరంగా చెప్పకపోయావో, 'వీడు మగాడు కాదు కాదు' ఊరంతా టాం టాం కొట్టేస్తాం'' అని గట్టిగా వార్నింగిచ్చారు.

ఇక తప్పలేదు. రెండో రోజు రాత్రికే నేను రాజీమార్గం పట్టాల్సి వచ్చింది. ఎలాగోలాగ రమను బతిమాలుకున్నాను. కరుణించింది. కాని ఇది కాదు అసలు కావాల్సింది. నా అసలు కోరిక తీరనే లేదు. అది తీరితే ఈ కార్యక్రమం నిన్నే జరిగిపోయేది.

ఈ విషయంలో నాకన్నా రమకే ఎక్కువ బాగా తెలుసు. వాళ్ల మావయ్యగారి అమ్మాయి దానికంతా ముందే చెప్పిందట.

''అదైతే సరే. నువ్వు చెవిలో చెప్పింది మాత్రం కుదరదు'' అంది రమ.

సరే. అవసరం నాది కనుక తప్పనిసరై ఒప్పుకున్నాను. మర్నాడు వెళ్లి మా స్నేహితులతో జరిగిన సంగతులన్నీ చెప్పేసాను. అసలు విషయం తప్ప.

పిచ్చి వెధవలు. ఆ శోభనం ఏదో తమకే జరిగినంత సంబరపడ్డారు. ''నా భార్య రజస్వల అయ్యిందటోయ్. మా మావగారు ఉత్తరం రాశాడు.'' అన్నాడు మధ్యలో ఒహడు వచ్చి. వాడి ఆనందం వాడిది.


నాకు మాత్రం ఆనందం లేదు. అసలు కోరిక తీరకుండా నాకు సంతోషం ఎలా వుంటుందీ?

మర్నాడు కూడా హోరాహోరీ ప్రయత్నించా. ఏమాత్రం కుదరలేదు. ఈలోగా ఓ పిడుగు పడింది.

''ఈ సంవత్సరంలో వీడి చదువైపోతుంది బావా! అప్పటిదాకా అమ్మాయిని ఇక్కణ్ణే వుణ్ణీ! అది గాని మా ఇంటికొస్తే వీడి పరీక్ష కాస్తా చెట్టెక్కుతుంది''

నాన్న మావయ్యతో చెప్పిన మాట అది. నాకు ఏడుపు తన్నుకొచ్చింది. మా మావయ్య 'సర్లే' అనేశాడు. అనేస్తాడు. ఆయన సొమ్మేం పోయింది కనక?

'అమ్మాయికి ఈడొచ్చింది కనక పునస్సంధానం జరిపించేశాను. నా బాధ్యత తీరిపోయింది. కాపరానికి ఎప్పుడు తీసుకెళ్లాలో బావగారిహెడ్డేక్కూ' అని నశ్యం పీల్చుకుంటూ



**నేతి సూర్యనారాయణ శర్మ**

వెళ్లిపోయాడు.

''పోనీ నాతో వచ్చేస్తానని అల్లరి చెయ్యవే'' అని బతిమాలాను రమని.

''అమ్మో నాకు భయం'' అంది.

''అదికాస్తా జరగకముందైతే ఓకే. ఇప్పుడు ఇలా ఎండగట్టేస్తే ఎలా? ఈ మాత్రం భాగ్యానికి అసలు చెయ్యకపోయినా బాగుండేది. బోడిపరీక్ష పోతే ఏమయ్యిందట? ఈ ఏటిక్కాకపోతే పైయ్యేడు అవ్వదూ? ఏమిటో ఈ పెద్దాళ్లవన్నీ అవకతవక పనులు'' అని గట్టిగా తిట్టుకున్నా.

ఎలాగోలాగ పరీక్షలు కాస్తా అయ్యాయనిపించుకున్నాను. ఆఖరి పరీక్ష కానిచ్చి, ఇంటికి రాకుండా అట్నించటే మావగారింటికి పరిగెత్తాను.

గుమ్మంలోనే తగిలాడు మావ.

''ఏరా పరీక్ష ఎలా ఇచ్చావ్?''

'ఇంటల్లుణ్ణి పట్టుకుని ఏరా ఏమిటి బుద్ధిలేకుండా. మా సూరిగాడి మాంగారు ఎంచక్కా ఏవండీ అల్లుడుగారూ అని పిలుస్తాడు వాణ్ణి. మేనమామ కూతుర్ని చేసుకోవటం తప్పైపోయింది'

''ఏవిరా సమాధానం చెప్పవ్?''



నీకు'' అనేసి అటు తిరిగి పడుకుంది.

పక్కగదిలో పెద్దాళ్లుంటే ఈ గదిలో మనకేం అడ్డు? నాకర్థం కాలేదు. ఒకటి మాత్రం నిజం. 'నాకు భయం' అన్న ఆరోజుకీ, 'పెద్దాళ్లున్నారన్న' ఈ రోజుకీ ఎంతో తేడా. నెమ్మదిగా దార్లోకొస్తుందనే నమ్మకం కలిగింది నాకు.

''టవును స్కూలులో ఉద్యోగం ఖాళీ వొచ్చింది. నీకు ఖాయం చేయించుకుని వొచ్చాను. రేపణ్ణుంచి వెళ్లి జేరు''

నాన్నీ రెండు ముక్కలూ అవంగానే వెంటనే నాకో ఆలోచన తళుక్కున మెరిసింది. 'టవునులో కాపరం పెడతాను- ఒంటరిగా' మనసులోనే అనుకున్నాను.

కానీ మా నాన్నకి కర్ణపిశాచి వున్నట్టుంది. నేను మనసులో అనుకున్న మాటలు విన్నాడో ఏంపాడో గాని-

''ఏవక్కర్లా. నాల్రోజులెలాగో తంటాలు పడు. ఆనక ఓ సైకిలు సంపాయిద్దాం. పది మైళ్లేగా. హాయిగా ఇంట్లోంచే వెళ్లచ్చు. మళ్లీ టవునులో కాపరం అంటే బోలెడు ఖర్చవుతుంది'' అనేసి చక్కా వెళ్లిపోయాడు.

మా నాన్నంతే. ఇంట్లో అన్ని డెసిషన్లూ ఆయనే తీసుకుంటాడు. ఎదుటివాడికి ఆలోచించే టైమివ్వడు, ఇంక మాట్లాడేందుకు ఛాన్సిస్తాడా?

టవునులో కాపరం పెడితే ఎంచక్కా రమని ఈసారి గట్టిగా అడిగెయ్యొచ్చనుకున్నాను. నాన్న ఆ అవ

## ఆలోచన

**అందాన్ని పెంచుకోవడం పట్ల తారలు ఎంతో ఇంట్రెస్ట్ చూపిస్తారు. అమీషాపటేల్ ఇప్పుడు అవకాశాల కోసం కాకపోయినా అందాన్ని సంరక్షించుకోవడం, మంచి మంచి డ్రెస్సులు ధరించడంపై దృష్టిని కేంద్రీకరిస్తోంది. తన డిజైనర్లతో కలిసి ఆమె తరచూ మంతనాలు చేస్తోంది. ఇదిలా ఉంటే ఆమె సక్సెస్ అయిన చిత్రాలకి డిజైన్ చేసిన దుస్తులు తానంటే తానే డిజైన్ చేశానని అన్నాసింగ్, కోయినా సహానీలు వాదులాడుకుంటున్నారట.**

''ఏవుందీ. బాగానే ఇచ్చాను''

''అవుతుందీ''

''ఫస్టుగా. లోపలికెళ్లనా?''

''వెళ్దుగాన్లే. రెండ్రోజులుంటావా?''

అసలందుకే వచ్చాను అని మనసులో అనుకుని, ''ఉండమంటే ఉంటాను''

''ఉండు. పరీక్షలైపోయాయిగా. ఇంటికి పోయి ఏం జేస్తావ్?''

''సర్లే'' అనేసి లోపలికి పోబోయాను.

వెనకనించి మళ్లీ గట్టిగా అరిచాడు మావయ్య.

''అన్నట్టొరేయ్! రమ ఇంట్లోకి రాకూడదు. వెళ్లి దాన్ని గానీ తగిలేవ్''

గోవిందా. ఈమాత్రం దానికి ఇక్కడుండి ఏంజెయ్యాలంటా? పైగా రెండు రోజులు? తిట్టుకుని మంచినీళ్లేనా తాక్కుండా వచ్చేసాను.

కట్టుకున్న పెళ్లాం కాపరానికి రాక ఎక్కడికి పోతుంది? రమ కాపరానికి రావడానికి మరో రెణ్ణెల్లు పట్టింది. అప్పటికి నేను పాసయ్యాను. అసలు పరీక్ష మొదలయ్యింది.

ఆ రాత్రి రమ గదిలోకి వచ్చినప్పుడు చూశా. ఏణ్ణర్థంలో ఎంత మార్పు? ఇంకా కాస్త వయసొస్తే ఇంకా బాగుంటుంది. అంతా అయిపోయాక అప్పుడు నెమ్మదిగా అడిగాను.

''నేనడిగిందేం జేశావ్?''

''ఏవిటది?''

''ఆరోజు చెవిలో చెప్పింది''

''పో బావా! పెద్దాళ్లున్నారనే భయమైనా లేదు


కాశం లేకుండా చేశాడు.

ఆ తర్వాత టయిము ఎలా గడిచిందో నాకు తెలీదు. ఏళ్లూ పూళ్లూ రైళ్లలాగా పరిగెత్తాయి.

నా అసలు కోరిక మాత్రం తీరటం లేదు. మా పెద్దాడు పుట్టినప్పుడు అడిగా. రెండోవాడు పుట్టినప్పుడు అడిగా. అమ్మాయి పుట్టినప్పుడూ అడిగా.

అమ్మానాన్న ఉన్నంత కాలం ''పెద్దాళ్లున్నారనేది''. ఆ తర్వాత ''చిన్నపిల్లలు చూస్తారని సిగ్గయినా లేదా బావా నీకు?'' అనేది.

ఈమాత్రం దానికి చిన్నాపెద్దా అందర్నీ పిలిచి బెడ్రూమ్‌లో సభ పెట్టి అడుగతామా, 'ఇలా అడుగుతున్నానర్రా తప్పా రైటా' అనడుగుతామా, ఏదో గుట్టుగా కానిచ్చేసుకుంటాం గానీ. నా మాటే విని




పించుకోదు తనసలు.

ఇంట్లో అందరూ తిరుగుతుండగా ఇట్లాంటి వేషాలెయ్యకూడదు, తప్పు అనేది. ఎవరూ లేనప్పుడు తప్పించుకుని పోయేది. అసలా ధ్యాస ఉండేడిస్తేనే కదా!


చిరాకు పుట్టేంది. పిచ్చికోపం లేచుకొచ్చి అయినదానికీ కానిదానికీ అరవడం మొదలెట్టాను.

అప్పటిదాకా "మా ఆయన కోప్పడతాడమ్మా వద్దు" అని చెప్పేది. నేను తిట్టడం మొదలెడితే "మా ఆయన కొట్టేస్తాడమ్మా, మోట సచ్చినోడు" అంటుందేమోనని భయపడ్డాను.

నేను అరిచినప్పుడల్లా నా ఎదుట మౌనంగా ఉండి పక్కకెళ్లి నవ్వేది. మండిపోయి నేను ఉరిమి చూస్తే నా ఎదురుగ్గానే నవ్వేసేది. ఏవిటో ఈ ఆడాళ్లు ఓ పట్టాన అర్థం కారు.

## బ్రేక్‌నిస్తుందా?

**బొద్దుగా, ముద్దుగా ఉండే సంఘవి చాలాకాలం పాటు తెరమరుగైనట్టుంది. ఇప్పుడు మళ్లీ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలనుకుంటోంది. 'ఒక్కడు కాదు ఇద్దరు' చిత్రంలో డాక్టర్ పాత్ర పోషిస్తున్న సంఘవి జనం నాడిని ఎలా పట్టుకోగలుగుతుందో చూడాలి మరి! అవకాశాల కోసం ఎదురుచూస్తున్న సంఘవికి ఈ చిత్రం ఆశావాదాన్ని నింపినట్టుంది.**



ఇవాళ ఇడ్లీలోకి అల్లప్పచ్చడి వొద్దు,. కొబ్బరి చెట్నీ చెయ్యి అంటే ధారాళంగా చేసేస్తారు. ఫ్రెండ్సొస్తున్నారు పులిహోర, బొబ్బట్లు చెయ్యి అంటే విసుక్కున్నా విస్తృతంగానే చేస్తారు.

వారానికోసారి షీకాయలు పెట్టి, గోరింటాకులు పెట్టి తమ జుళ్లకి సేవ చేస్తారు. ఆమాత్రం ప్రేమ మొగుళ్ల మీద కూడా ఉంటే ఎంత బాగుండిపోను?

అడక్కడక్క మొగుడనేవాడు ఓ చిన్నకోరిక కోరితే, అది కూడా తొలిరాత్రి నాడు, అది తీర్చడానికి ఇన్నేళ్లు గడుస్తున్నా, నెత్తిమీద వెంట్రుకలు తెల్లబడుతున్నా, పట్టించుకునే తీరిక లేదు.

కాలవలో కొరమేనైతే మనూళ్లో ఎన్నాళ్లుంటుందో తెలీదు కాబట్టి ఇవ్వాళే పట్టేసుకోవాలి కానీ, మన చెర్లో చేపపిల్ల ఎక్కడికి పోతుందీ అనుకుని ఇన్నాళ్లూ ఓపిక పట్టాను. కానీ ఇంక నాకు ఓపిక చచ్చిపోయింది. ఇవ్వాళ తాడో పేడో తేల్చిపారేయాలనుకున్నా.

"ఇదిగో పిల్లా నేనడిగిందేంజేశావ్?"

"పూర్ణబ్బూర్లా... ఇంక పెట్టను, జబ్బు చేస్తుంది."

"అది కాదు."

"ఏవిటదీ?"

"ఆరోజు అడింది."

"ఛీ! నీకు మతిపోయిందేవిటయ్యా. ఈ వయసులో ఏవిటా ఆగడం?"

"అదే నా బాధానూ. ఇంకా ఆలస్యం చేస్తే ఈ కాస్త వయసు కూడా జారిపోతుందని."

"ష్.. పిల్లలున్నారు."

ఆత్రంలో నేను గమనించనే లేదు. మా రమ పిల్లలిద్దరూ అక్కడే ఉన్నారు. రమంటే మా ఇంటిది కాదు. మా పెద్దాడి కూతురు. కూతురికి వాళ్లమ్మ పేరు పెట్టుకున్నాడు వాడు. మా రెండోవాడి కూతుర్ని సూరిగాడి కూతురి కొడుక్కిస్తున్నాం.

ఏది ఏమైనా సరే. పెళ్లి మాత్రం ఇక్కడ మా ఊళ్లోనే జరగాలని పట్టుబట్టాను. తప్పనిసరై ఒప్పుకున్నారు. ఓ పక్క పెళ్లి పనులు జోరుగా సాగుతున్నాయి. ఓ పక్క పెళ్లికూతుర్ని చేస్తుంటే పడకటింట్లో ఒంటరిగా పట్టుకున్నాను రమని.

అసలు పెళ్లనంగానే పాత కోరిక గుర్తుకొస్తుంది నాకు. మా ఇంట్లో ఏ పెళ్లి జరిగినా వెళ్లి అడగడం, దాంతో తిట్లు తినడం నాకు అలవాటైపోయింది. ఇవ్వాళ ఎలాగైనా ఒప్పించాలి అనుకున్నాను. ఇంతట్లోకి ఈ పిల్ల రాక్షసుల కంట్లో బడిపోయాను. ఇంక అసలు పనేం జరుగుతుంది?

"తాతయ్యా! ఏంటి? తాతమ్మనడుగుతే పెట్టనందా?"

"అవున్రా నాన్నా. మీరు కాస్త చెప్పి ఇప్పించగూడదా?"

"ఇంతకీ ఏమడిగావ్?"

"అది చెప్పన్రా బాబూ! ఇంతవరకూ ఎవ్వరికీ చెప్పలేదు. ప్యూర్లీ పర్సనల్."

☆